క్లుప్తంగా

చిరు ధాన్యాలకు ప్రోత్సాహం

బి.కొత్తకోట: చిరు ధాన్యాలు పండించే రైతులను కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని బీజేపీ సహకార విభాగం రాష్ట్ర కన్వీనర్ బి.గోపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని అమరనారాయణపురం ఆలయంలో జరిగిన కిసాన్‌మోర్చా ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల ఆదాయం రెట్టింపు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రైతులు సేంద్రియ ఎరువులతో చిరుధాన్యాల పంటలు సాగు చేయాలన్నారు. రైతులకు అవగాహన కల్పించడం కోసం సమావేశాలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో కిసాన్‌మోర్చా జిల్లా ప్రధానకార్యదర్శి మనోహర్‌గౌడ్, నియోజకవర్గ కన్వీనర్ మంగరాజు, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు ఎన్.శోభారాణీ పాల్గొన్నారు.

సారా ఊట ధ్వంసం

ములకలచెరువు: ములకలచెరువు సర్కిల్ పరిధిలోని పెద్దమండ్యం మండలంలో సారా ఊట ధ్వంసం చేసినట్లు ఎస్ఈబీ సీఐ మల్లిక ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దమండ్యం మండలం రామానాయక్ తండా సమీపంలో సారా వండుతున్నట్లు ముందస్తు సమాచారంతో సిబ్బందితో కలిసి దాడి చేసి 400 లీటర్ల సారా ఊట ధ్వంసం చేసినట్లు తెలిపారు.

ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలి

మదనపల్లె సిటీ: ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వరరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం మదనపల్లెలో డివిజన్ స్థాయి యూటీఎఫ్ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు రావాల్సిన బకాయిలు తక్షణం విడుదల చేయాలన్నారు. ఈహెచ్ఎస్ సదుపాయాన్ని విస్తరించాలన్నారు. కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు బాబురెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు రమణ, జాబీర్, సుధాకర్, పురం వెంకటరమణ, ఉత్తన్న తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్ఎస్‌యూఐ ఆవిర్భావ దినోత్సవం

పీలేరు: ఎన్ఎస్‌యూఐ ఆవిర్భావ దినోత్సవాన్ని స్థానిక అంబేడ్కర్ సర్కిల్ వద్ద ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అమృతతేజ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలపై ఎన్ఎస్‌యూఐ నిరంతరం రాజీలేని పోరాటం చేస్తోందని తెలిపారు. అంబేడ్కర్ కలలుకన్న స్వరాజ్యం కోసం, అసమానతలు లేని విద్యావిధానం కోసం ఎన్ఎస్‌యూఐ పోరాడుతోందని చెప్పారు. కార్యక్రమంలో ఏఎన్ఎయూఐ శ్రీకాంత్, సాయిసంపత్, మహేష్, సోమశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ తోఫా పంపిణీ



కార్మికులకు దుస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం

పీలేరు రూరల్: పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని పట్టణంలోని స్థానిక ప్రకాశం రోడ్‌లో జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు షఫీ, పీలేరు ఉపసర్పంచ్ జీనత్ రంజాన్ తోఫా పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రూ.4.50 లక్షలు విలువ గల నిత్యావసర సరుకులు, దుస్తులను 125 మంది పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు, 400 మంది పేద ముస్లింలకు పంపిణీ చేశామన్నారు. ప్రతి ఒక్కరూ సుఖశాంతులతో రంజాన్ పండుగ జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు గిరిధర్‌రెడ్డి, జావీద్‌లు పాల్గొన్నారు.

గర్నిమిట్ట యల్లమ్మకు ప్రత్యేక పూజలు



కేవీపల్లె : మండలంలోని గర్నిమిట్టలో వెలసిన యల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. ఆదివారం ఉదయం అమ్మవారికి అభిషేకాలు, ప్రత్యేక అలంకరణ చేశారు. గర్నిమిట్ట పరిసర గ్రామాల నుంచి భక్తులు మంగళ వాయిద్యాల నడుమ బోనాలు ఊరేగింపుగా తీసుకొచ్చారు. ఆలయ చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించి మొక్కులు చెల్లించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

14న రక్తదాన శిబిరం

మదనపల్లె సిటీ: అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని మదనపల్లెలో 14న భారత్ స్కౌట్స్, గైడ్స్, ఆజాద్ ప్యాక్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు స్కౌట్‌మాస్టర్ చంద్రశేఖర్ తెలిపారు. స్థానిక సొసైటీ కాలనీలోని రామాలయంలో ఉదయం 10 గంటలకు జరిగే శిబిరంలో రక్తదాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని కోరారు.

జన నినాదం..'జగనన్నే మా భవిష్యత్తు'

మదనపల్లె : వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక అర్హత ఉంటే చాలు...సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందుతున్నాయి. భవిష్యత్‌లోనూ వైఎస్సార్ సీపీ అధికారంలోకి రావాలని, మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి కావాలని ప్రతి ఇంటా కోరుకుంటూ జగనన్నే మా భవిష్యత్తు అంటూ ప్రజలు నినదిస్తున్నారు. ఆదివారం జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 35వార్డుల్లో వైఎస్సార్ సీపీ కౌన్సిలర్లు, నాయకులు సచివాలయ కన్వీనర్లు, గృహసారథులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రజలను పలుకరించారు. ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరుపై ఆరా తీశారు. ప్రజామద్దతు పుస్తకంలో ఉన్న ఐదుప్రశ్నలను అడిగి సమాధానాలు రాబట్టారు. గత టీడీపీ ప్రభుత్వంలో అన్ని వర్గాల వారు పడిన ఇబ్బందులను లబ్ధిదారులకు గుర్తు చేస్తూ.. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంపై వివరించారు. 11వ వార్డులో మున్సిపల్ వైస్‌చైర్మన్ జింకా వెంకటాచలపతి, 9, 10, 13, 22, 25, 28, 33,వార్డులో కౌన్సిలర్లు పాల్‌చంద్రశేఖర్, సుగుణ, ఫర్జానాఫీ, ముబీనా, ఈశ్వర్‌నాయక్, వసీంఅక్రమ్, ఎం.వి.రమణ, మండలంలోని బొమ్మనచెరువు, బసినికొండ, కురవంక పంచాయతీల్లో సర్పంచ్ దండుకరుణాకర్‌రెడ్డి, వెంకటరమణ, వైఎస్సార్ సీపీ నాయకులు బావాజాన్, బెల్లేరెడ్డిప్రసాద్ తదితరులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.



11వ వార్డులో ప్రచారం చేస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్, తదితరులు

విస్తృతంగా ప్రచారం

పీలేరు : పీలేరు పట్టణంలో జగనన్నే మాభవిష్యత్తు కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ నాయకులు విస్తృతంగా చేపట్టారు. ఆదివారం పీలేరు పట్టణంలోని అజంతామిట్ట, కావలిపల్లె, రాజీవ్‌నగర్ కాలనీ, సరోజినిదేవి వీధి తదితర ప్రాంతాల్లో జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నీవే జగన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి గత ప్రభుత్వం అమలు చేసిన పథకాలు, ప్రస్తుతం సీఎం జగన్ మోహన్‌రెడ్డి సారథ్యంలో చేపట్టిన పథకాలకు వ్యత్యాసాలు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఎ.టి. రత్నశేఖర్‌రెడ్డి, సర్పంచ్ డాక్టర్ హబీబ్‌బాషా, వైఎస్సార్‌సీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు మహిత, గ్రామ సచివాలయ మండల కన్వీనర్ ఆనంద్, నాయకులు గిరిధర్‌రెడ్డి, నాగేంద్ర, కాలనీ చిన్న, షాకీర్, మునీర్, శ్రీనాథరెడ్డి, జయపాల్‌రెడ్డి, ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

ప్రజల ఆశీస్సులు ఎప్పటికీ జగన్‌కే

తంబళ్లపల్లె: సంక్షేమ పాలన అందిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజల ఆశీస్సులు ఎప్పటికీ ఉంటాయని మండల కోఆప్షన్ సభ్యుడు జమాల్‌బాషా తెలిపారు. ఆదివారం తంబళ్లపల్లెలో జగనన్నే మా భవిష్యత్తు -మా నమ్మకం జగనన్నే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్తూ సంక్షేమం ప్రజలు సాధించిన ఆర్థిక అభివృద్ధి, పెరిగిన జీవనప్రమాణాల అంశాలపై ప్రజలకు వివరించారు. ప్రజలు, నాయకుల నుంచి అపూర్వ స్పందన లభిస్తోంది. ఎంపీటీసీ సభ్యులు కరీమ్, టీసీ నాయకులు రామూర్తి, జ్యోతి పాల్గొన్నారు. అలాగే కన్నెమడుగులో సర్పంచ్ శ్యామలమ్మ, ఎంపీటీసీ సభ్యులు మహేష్ ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. కోటకొండలో సర్పంచ్ అరుణ, ఎంపీటీసీ సభ్యురాలు లలితల ఆధ్వర్యంలో మా నమ్మకం జగనన్నే కార్యక్రమం నిర్వహించారు.

ఇంటింటా మా నమ్మకం నువ్వే జగన్

కలికిరి: జగనన్నే మా భవిష్యత్తు.. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండల పరిధిలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఇంటింటా విస్తృత ప్రచారం నిర్వహించారు. గుండ్లూరు, మేడికుర్తి, టి.సంద్రావారిపల్లి, మునెళ్ళపల్లి, కలికిరి గ్రామాలలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, గృహసారథులు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు తీరు, సంతృప్తి స్థాయిని విచారించారు. కార్యక్రమాలలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రమేష్ కుమార్ రెడ్డి, మండల ప్రత్యేక ఆహ్వానితుడు రత్నశేఖర్ రెడ్డి, ఆర్బీకే మండల చైర్మెన్ భాస్కర్ రెడ్డి, గ్రామ సచివాలయ మండల కన్వీనర్ రెడ్డెప్ప, సర్పంచ్ నాగవేణి, ఎంపీటీసీ సభ్యులు అల్లాబక్షు, షాహీన, సచివాలయాల కన్వీనర్లు రౌనక్ బాష, నాగరాజ, శ్రీకాంత్, బాబుల్లా తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు

గుర్రంకొండ: అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇస్తున్నామని సింగిల్ విండో చైర్మెన్ వెంకటశివారెడ్డి, డైరెక్టర్ ప్రకాష్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని ఎల్లుట్ల, తరిగొండ గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. గృహసారథులు, సచివాలయల కన్వీనర్లతొ కలసి ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రాజగోపాల్, నాయకులు రెడ్డికుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి ఇంటా జగన్ ప్రభుత్వానికి ఆశీర్వాదాలు

వాల్మీకిపురం: ప్రతి ఇంటా ప్రజా మద్దతు కోసం సచివాలయ కన్వీనర్‌లు అడిగిన ప్రశ్నలకు సానుకూల సమాధానాలు లభించడం చూస్తే జగన్ ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదిస్తున్నారని ఉపసర్పంచ్ కేశవ రెడ్డి, మైనార్టీ నాయకులు అబ్దుల్ కలీమ్, సాధిక్, షాహెద్ అన్నారు. ఆదివారం పట్టణంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు మహబూబ్‌బాషా, చికెన్‌మస్తాన్, సైపుల్లా, రఘు, రమేష్, రహంతుల్లా, రమణ, తదితరులు పాల్గొన్నారు.

బి.కొత్తకోటలో..

బి.కొత్తకోట: పేదలు, బలహీనవర్గాలకు సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డితో భవిష్యత్తని పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ సురేంద్రనాథ్, సర్పంచు భీమిగాని నాగిరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని శీలంవారిపల్లె పంచాయతీలో మా భవిష్యత్ జగనన్నే కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేస్తూ కుటుంబీకుల అనుమతితో ఇంటిగోడలపై స్టిక్కర్లను అంటించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రమాదేవి, జయరామిరెడ్డి, గోపాల్, యుగంధర్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, చిదంబరరెడ్డి, రఘునాథరెడ్డి, రమేష్, నరసింహులు, సరోజమ్మ పాల్గొన్నారు.

ఇంటింట జగన్‌కే జై కొడుతున్నారు

కలకడ : జగనన్న ప్రభుత్వంలో జరిగిన మంచిని గుర్తించి ఇంటింట ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే జై కొడుతున్నారని ఎంపీపీ శ్రీదేవి, మండల ప్రత్యేక ఆహ్వానితులు జీవీ కిషోర్ అన్నారు. ఆదివారం మండలంలోని కె.బాటవారిపల్లె పంచాయతీలోని గరడప్పగారిపల్లె, కదిరాయచెర్వు, ముడియంవారిపల్లె పంచాయతీ లో సచివాలయ వాలంటీర్లు, గృహ సారధులతో కలిసి జగనన్నే మా భవిషత్–మానమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ శాంతమ్మ, నాయకులు రవికుమార్, రెడ్డెప్ప, శ్రీనాథ్, నాగరాజ, ఉదయ్‌భాస్కర్, శ్రీకాంత్, చిరంజీ వియాదవ్, ఆదినారాయణ, వెంకట్రమణ, సునీత పాల్గొన్నారు.

ఇంటింటా జగనన్నే మా నమ్మకం

రామసముద్రం: జగనన్నే మా నమ్మకం కార్యక్రమం గ్రామాల్లో ఊపందుకుంది. ఆదివారం వైఎస్సార్‌సీపీ నాయకులు , కార్యకర్తలు , ప్రజాప్రతినిధులు ఇంటింటా వెళ్లి స్టిక్కర్లు అంటించి, ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలను వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ కుసుమకుమారి, జెడ్పీటీసీ రామచంద్రారెడ్డి, వైస్ ఎంపీపీలు రమణారెడ్డి, గంగాధర్‌నాయుడు, కన్వీనర్ భాస్కర్‌గౌడ్, నంద సర్పంచ్‌లు, ఎంపీటీసీలు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.









పీలేరులో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో నాయకులు, తంబళ్లపల్లెలో ఇంటింటా ప్రచారం , రామసముద్రం మండలంలో విస్తృతంగా ప్రచాం చేస్తున్న నాయకులు, గుర్రంకొండలో...

కాంగ్రెస్ పార్టీకి ఆదరణ పెరుగుతోంది

– పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్

మదనపల్లె : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ఆదరణ పెరుగుతోందని, రాహుల్‌గాంధీ ప్రధాని అయితే రాష్ట్రానికి ప్రత్యేక హోదా లభిస్తుందని ప్రజలు నమ్మకం పెట్టుకున్నారని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్ అన్నారు. పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జిల్లా కాంగ్రెస్‌పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జంగా గౌతమ్ మాట్లాడుతూ.. దేశంలో బీజేపీ విభజన, విద్వేష రాజకీయాలు చేస్తోందన్నారు. జిల్లాలో కాంగ్రెస్ పునర్నిర్మాణానికి పాతకమిటీల స్థానంలో కొత్తకమిటీలు వేసేందుకు నిర్ణయం తీసుకున్నామన్నారు. కాంగ్రెస్ మీడియా చైర్మన్ మాట్లాడుతూ.. కేంద్రంలో 9 ఏళ్ల బీజేపీ పాలన, రాష్ట్రంలో ఐదేళ్ల టీడీపీ, నాలుగేళ్ల వైఎస్సార్ సీపీ పాలన చూశాక రెండుచోట్ల కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాల్సిన చారిత్రక అవసరం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజనచట్టంలో పేర్కొన్న విధంగా రాయలసీమ, ఉత్తరాంధ్రకు ప్రత్యేక ప్యాకేజీ, ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలో అపరిష్కృత సమస్యల పరిష్కారం అమలు చేస్తామన్నారు. సమావేశంలో తంబళ్లపల్లె కాంగ్రెస్ ఇన్‌చార్జ్ చంద్రశేఖర్‌రెడ్డి, వేల్పుల శ్రీధర్, నాయకులు పాల్గొన్నారు.

గ్రామీణాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

రామసముద్రం: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని ఎంపీపీ కుసుమకుమారి , జెడ్పీటీసీ రామచంద్రారెడ్డి తెలిపారు. ఆదివారం మండలంలోని రాగిమాకులపల్లె పంచాయతరీలో సిమెంటు రోడ్డుకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జెడ్పీ నిధులు రూ.5 లక్షలలో గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి మంజూరు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ బాగ్యలక్ష్మీ, వైస్ సర్పంచ్ స్వర్ణకుమారి, ఎంపీటీసీ, నాయకులు చెంగారెడ్డి, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా పోలేరమ్మ తిరునాల

పెద్దమండ్యం: మండలంలోని కలిచెర్ల గ్రామ పరిధిలో కుషావతీ నది ఒడ్డున విప్పవనంలో వెలసిన పోలేరమ్మతల్లి తిరునాల శనివారం రాత్రి వైభవంగా జరిగింది. కలిచెర్ల సింగిల్ విండో చైర్మన్ కడప సుధాకరరెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కోటకాడపల్లె, ఎన్‌.వోపల్లె, సీ గొల్లపల్లె, కలిచెర్ల, పెద్దమండ్యం, బండ్రేవు, గుర్రంవాండ్లపల్లె ప్రాంతాల నుంచి భక్తులు చాందినీబండ్లు కట్టి తమ మొక్కులు చెల్లించారు. తాటిమాకులపల్లె, మిట్టావాండ్లపల్లె, కలిచెర్ల గ్రామాల నుంచి ప్రత్యేకంగా భక్తులు అమ్మవారికి ధీలు, బోనాలతో ప్రత్యేక పూజలు చేశారు. బాణాసంచా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తిరునాలలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ సాదిక్‌అలీ ఆధ్వర్యంలో ములకలచెరువు, పీటీఎం, పెద్దమండ్యం ఎస్ఐలు మధురామచంద్రుడు, డివైస్వామి, వెంకటేష్ బందోబస్తు నిర్వహించారు.

భక్తిశ్రద్ధలతో ఈస్టర్ వేడుకలు

మదనపల్లె సిటీ: కరుణామయుడు ఏసుక్రీస్తు అని డివిజన్ సంఘ కాపరి రెవ.డాక్టర్ సునీల్‌వరకుమార్ ఉద్బోధించారు. స్థానిక జేసీఎం చర్చిలో ఆదివారం ఈస్టర్ వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈస్టర్ పురస్కరించుకుని చర్చిని మల్లె పూలతో అందంగా అలంకరించారు. ఉదయం 6 నుంచి 9 గంటల వరకు ఈస్టర్ ఆరాధనలో భక్తులు పాల్గొన్నారు. సునీల్‌వరకుమార్ మాట్లాడుతూ ప్రేమ, సహనం, శాంతి కుసుమాలను పూయించిన కృపామయుడు ఏసు అని తెలిపారు. డేవిడ్ సంజయ్ కోరియర్ బృందం భక్తిగీతాలు ఆలపించారు.

బి.కొత్తకోట: స్థానిక సీఎస్ఐ చర్చిలో ఆదివారం ఈస్టర్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. యేసుక్రీస్తు సమాధి గెలిచి పునరుత్థానం అయిన రోజునే ఈస్టర్ వేడుకలు జరుపుకోవడం జరుగుతుందని పాస్టర్ రెవరెండ్ అబ్రహాం అన్నారు.

ములకలచెరువు: మండలంలోని చర్చిల్లో క్రైస్తవులు ఈస్టర్ సందర్భంగా ఆదివారం భక్తి శ్రద్ధలతో ప్రార్థనలను నిర్వహించారు. ములకలచెరువు, పర్తికోట, బురకాయలకోట సీఎస్ఐ చర్చిల్లో పాస్టర్లు సందేశాలను వినిపించారు. స్థానిక ములకలచెరువు చర్చిలో పాస్టర్ నాగేంద్రుడు క్రైస్తవులకు బైబిల్‌పైన, ఏసుప్రభువుపై ముఖ్య సందేశాలు వినిపించారు.

పెద్దతిప్పసముద్రం: మండలంలోని కందుకూరు, పీటీఎం, కొత్తపల్లి,పులికల్లు, కాట్నగల్లు తదితర గ్రామాల్లోని క్రైస్తవులు ఆదివారం ఈస్టర్ ప్రార్థనలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.



చర్చిలో ప్రార్థనలు చేయిస్తున్న పాస్టర్

తంబళ్లపల్లె: స్థానిక సీఎస్ఐ చర్చిలో ఆదివారం ఈస్టర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఏసు తన ప్రాణాన్ని సకలలోక పాప పరిహారార్థం సమర్పించిన తీరును పాస్టర్ వివరించారు. అమూల్యమైన ఏడు మాటలు శిలువపై పలికి తన మాటను అర్పించినట్లు తెలిపారు.

కురబలకోట: మండలంలోని అంగళ్లు సీయోను ప్రార్థన మందిరంలో ఈస్టర్ సందర్భంగా ఆదివారం ఆయన దైవ సేవకులు ఐజక్ దైవ సందేశం ఇచ్చారు. కరుణ, ప్రేమకు ప్రతిరూపమైన క్రీస్తు తన జీవిత కాలంలో ఏతప్పూ చేయకున్నా కక్షతో ఆనాటి రోమన్లు, యూదా మత పెద్దలు అన్యాయపు తీర్పుతో శిలువ వేయించారన్నారు. మూడవ రోజున తిరిగి సజీవుడిగా లేచారన్నారు. సత్యాన్ని ఏదీ సమాధి చేయలేదని చాటి చెప్పడమే ఈస్టర్ పర్వదిన పరమార్థమన్నారు.

ముఖ్యమంత్రి జగన్‌తోనే రాష్ట్ర ప్రగతి

- టీడీపీ నుంచి 40 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక
- ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

వాల్మీకిపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితోనే రాష్ట్ర ప్రగతి, అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని గండబోయనపల్లి పంచాయతీ మేకలవారిపల్లె చెందిన నల్లంకి కదిరప్ప, బాలక్రిష్ణ, కుమార్, సత్య, మునెప్ప, నాగరాజ, హరినాథ, రవి, మధు, కిరణ్, శీనా, శేఖర్, మల్లికార్జున ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి సమక్షంలో సుమారు 40 కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి వైఎస్సార్ సీపీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి నవరత్నాల ద్వారా ప్రజలకు నేరుగా పథకాలను వారి ఖాతాల్లో జమ చేస్తూ.. ఆర్థికంగా బలోపేతం చేస్తున్నారన్నారు. కులమతాలు, రాజకీయ పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఏపీ ఎండీసీ డైరెక్టర్ హరీష్ రెడ్డి, ఎంపీపీ అరుణమ్మ, సర్పంచ్ గుర్రప్ప, నాయకులు శ్రీనాథ రెడ్డి, రెడ్డెప్ప రెడ్డి, నల్లంకి నరసింహులు, రమేష్, లక్ష్మీనారాయణ రెడ్డి, మెంబర్ శీనా, రాజన్న, ఫారుఖ్, మోహన్ రెడ్డి, నీళ్లభాస్కర్, రాయుడు, ఆనంద, శీనా, చెంగల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



వైఎస్సార్‌సీపీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

అక్రమ మద్యం, సారా విక్రయాలపై నిఘా

మదనపల్లె : అక్రమ కర్ణాటక మద్యం, సారా విక్రయాలపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు డీఎస్పీ కేశప్ప తెలిపారు. ఆదివారం తాలూకా పోలీస్‌స్టేషన్‌లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ కర్ణాటక నుంచి అక్రమంగా మద్యం తెచ్చి విక్రయించే వారు, నాటుసారా తయారు చేసే వ్యక్తులపై పలుమార్లు దాడులు నిర్వహించి కేసులు నమోదు చేసి రిమాండ్‌కు పంపినా కొంతమందిలో ఇంకా మార్పు రాలేదన్నారు. జిల్లా ఉన్నతాధికారులు సారా తయారీ, అక్రమ మద్యం విక్రయదారులకు ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు. అయినా కొన్ని ప్రాంతాల్లో మద్యం, సారా విక్రయాలు జరుగుతున్నట్లు తమకు సమాచారం ఉందన్నారు. అలాంటి వారిపై నిఘా మరింత పెంచామన్నారు. నాటుసారా తయారీకి ఉపయోగించే నల్లబెల్లం విక్రయదారులపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఆరు నెలల్లోపు మూడు సార్లు మద్యం విక్రయాల్లో పట్టుబడిన వారిపై పీడీయాక్టు నమోదు చేసి జిల్లా బహిష్కరణ చేస్తామని హెచ్చరించారు.



మాట్లాడుతున్న మదనపల్లె డీఎస్పీ కేశప్ప


ఎంపీ చొరవతో గ్రామీణ రోడ్లకు మహర్దశ

- రూ. 85లక్షలు ఎంపీ నిధులు
- ముమ్మరంగా సిమెంటు రోడ్డు నిర్మాణాలు


కలికిరి: రాజంపేట ఎంపీ పీవీ మిథున్ రెడ్డి కేటాయించిన ఎంపీ ల్యాడ్స్ నిధులతో మండలంలో పలు గ్రామీణ రోడ్లకు మహర్దశ కలుగుతోంది. ప్రధానంగా గ్రామాల రోడ్ల దుస్థితిపై స్థానిక నేతలు ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. అలాగే ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి చొరవతో ఎంపీ ల్యాడ్స్ నుంచి నిధులు కేటాయించారు. ఈ మేరకు ప్రస్తుతం సిమెంటు రోడ్ల నిర్మాణాలు ముమ్మరంగా సాగుతున్నాయి. మండలంలోని పారపట్ల గ్రామంలో సిమెంటు రోడ్డు పూర్తిగా కంకరు తేలిపోయి ఆ దారిలో నడవడానికి గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. అలాగే మర్రికుంటపల్లి గ్రామం గాజులబండకురవపల్లి, గుట్టపాళెం గ్రామం వైకేపల్లి, కలికిరి గ్రామ పంచాయతీ కలికిరి రెడ్డివారిపల్లి తదితర గ్రామాల్లో సిమెంటు రోడ్లు, ఖబరస్తాన్‌లకు ప్రహరీలు, తాగునీటి బోరు, మోటార్లు ఏర్పాటు తదితర పనులకు అవసరమైన ప్రతిపాదనల మేరకు రూ.36 లక్షలు ఎంపీ నిధులు మంజూరయ్యాయి. ఈ మేరకు పలుచోట్లు సిమెంటు రోడ్ల పనులు ప్రారంభమయ్యాయి.

మసీదుల అభివృద్ధికి రూ.49.5లక్షలు

మండలంలోని పది మసీదులలో మౌలిక వసతులు, అభివృద్ధి పనులకు ఎంపీ పీవీ మిథున్ రెడ్డి రూ.49.5లక్షల నిధులు కేటాయించారు. మైనారిటీ కమిషన్ చైర్మన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్, స్థానిక వైఎస్సార్‌సీపీ మైనారిటీ నేతల వినతి మేరకు మసీదుల సమగ్రాభివృద్ధికి చర్యలు చేపట్టారు. కలికిరి సమీపంలో నూతన ఈద్గా ఏర్పాటుకు గాను ఎకరం భూమి కొనుగోలుకు రూ.14 లక్షలు సొంత నిధులు ఇచ్చారు. అలాగే మండల పరిధిలోని పది మసీదులలో అవసరమైన మౌలిక వసతులకు నిధులు కేటాయించడంతో ప్రస్తుతం అభివృద్ధి పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. నూతన ఈద్గా నిర్మాణాలు ఊపందుకున్నాయి.



పారపట్లలో సిమెంటు రోడ్డు నిర్మాణం



కలికిరి సమీపంలో నూతన ఈద్గా నిర్మాణ పనులు

మహల్‌లో సమస్యలకు పరిష్కారం

మహల్ గ్రామంలో డ్రైనేజీలు, పైపులైన్‌లు లేక ఏళ్ళ తరబడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్ర మైనార్టి కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్ ఆధ్వర్యంలో మహల్ గ్రామంలోని సమస్యలపై ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే పరిష్కార దిశగా చర్యలు తీసుకుని ఎంపీ ల్యాడ్స్ నుంచి నిధులు కేటాయించారు.

- రిజ్వానుల్లా, మండల కో–ఆప్షన్ సభ్యుడు

సొంత నిధులతో ఈద్గా ఏర్పాటు

పట్టణ ముస్లింలు పండుగ పర్వదినాల్లో క్రాస్ రోడ్డులో రోడ్డుపై ప్రార్థనలు నిర్వహించుకుంటున్నాం. ముస్లింల సమస్యలను గుర్తించిన ఎంపీ పీవీ మిథున్ రెడ్డి నూతన ఈద్గా ఏర్పాటుకు సొంత నిధులు ఇవ్వడం హర్షనీయం. నూతన ఈద్గా పనులు చురుగ్గా సాగుతున్నాయి. మండల మైనారిటీలు ఎంపీకి రుణపడి ఉంటాం.

- ఖాన్ ఖలీల్, కలికిరి

ఎమ్మెల్యే పరామర్శ

పీలేరు : దాడిలో గాయపడ్డ వైఎస్సార్‌సీపీ నాయకుడు నాగేంద్రను పీలేరు ప్రభుత్వాస్పత్రిలో ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పరామర్శించారు. కేవీపల్లె మండలం గోరంట్లపల్లె పంచాయతీ బసిరెడ్డిగారిపల్లె వడ్డిపల్లెకు చెందిన నాగేంద్రను స్థల విషయమై గొడవపడిన అదే గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు బండి ఆంజినేయులు, సత్యనారాయణ, సావిత్రమ్మ, మల్లయ్య కలసి దాడిచేసి గాయపరిచారు. ఆయన్ను చికిత్సనిమిత్తం పీలేరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బాధితున్ని పరామర్శించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఎ.టి. రత్నశేఖర్ రెడ్డి, సర్పంచ్ డాక్టర్ హబీబ్‌బాషా, దినేష్‌రెడ్డి, కంభం నరసింహారెడ్డి, గిరిధర్‌రెడ్డి, ఆనంద్, అమరనాథరెడ్డి, రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు బియ్యం పంపిణీ

స్థానిక చిత్తూరు రోడ్డు మార్గంలో నివాసం ఉంటున్న మనోదయ రెడ్డి, వినోద్‌రెడ్డి సుమారు 200 బస్తాలు బియ్యంను పేదలకు ఆదివారం ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి చేతుల మీదుగా బియ్యం పంపిణీ చేశారు. దాతలు ప్రతి ఏటా తమ తల్లిదండ్రులు హెలన్ కుమారమ్మ, నారాయణరెడ్డిల జ్ఞాపకార్థం పేదలకు బియ్యం పంపిణీ చేస్తున్నారు.

మల్లయ్యకొండకు ఆర్టీసీ సర్వీసు

మదనపల్లె సిటీ: తంబళ్లపల్లె మల్లయ్యకొండకు సోమవారం ఒక సర్వీసు మాత్రం నడపనున్నట్లు ఆర్టీసీ 1 డిపో మేనేజర్ మూరే వెంకటరమణారెడ్డి తెలిపారు. మదనపల్లె నుంచి ఉదయం 5.30 గంటలకు బయలుదేరుతుందన్నారు. తరువాత తంబళ్లపల్లె–మల్లయ్యకొండకు సాయంత్రం వరకు సర్వీసులు నడుపుతామన్నారు. భక్తులు ఆర్టీసీ బస్సులో ప్రయాణించాలని కోరారు.

రెడ్డెమ్మకొండపై భక్తుల రద్దీ

గుర్రంకొండ: మండలంలోని చెర్లోపల్లె గ్రామంలో వెలసిన రెడ్డెమ్మతల్లి ఆలయం ఆదివారం భక్తుల రద్దీతో కిటకిటలాడింది. ఈసందర్భంగా అమ్మవారికి వేకువజామునే అమ్మవారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. సంతానం కోసం మహిళలు అమ్మవారి ఎదుట వరపడ్డారు. భక్తులు అమ్మవారికి మొక్కులు చెల్లించారు. పలువురు భక్తులు ఆలయంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

వాల్మీకిపురం: పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యమని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో ప్రధానమంత్రి టీబీ ముక్త భారత్ పోషన్ మిత్ర కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఫైరోజా బేగం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చేతులమీదుగా టీబీ రోగులకు పౌష్టికాహారం కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాధిని మొదటి దశలో గుర్తించి సరైన వైద్య సేవలు, పౌష్టికాహారం తీసుకుంటే వ్యాధిని నయం చేయవచ్చునన్నారు. టీబీ వ్యాధి సోకితే భయపడాల్సిన అవసరం లేదని, మందులు వాడడం వలన త్వరగా నయం అవుతాయని తెలిపారు.బీడీ, సిగరెటు, మందు, పొగాకు తదితరవాటికి దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో టీబీ యూనిట్ వైద్య సిబ్బంది నాగిరెడ్డి, సర్పంచ్ గంగులమ్మ, వైఎస్సార్ సీపీ నాయకులు చింతల ఆనంద రెడ్డి, నీళ్లభాస్కర్, కేశవ రెడ్డి, మదనమోహన్ రెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్స్‌కు ఉచిత ఆరోగ్య పరీక్షలు



వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

మదనపల్లె సిటీ: స్థానిక బెంగళూరు రోడ్డులోని జీఆర్‌టీ ఉన్నత పాఠశాలలో ఆదివారం సీనియర్ సిటిజన్స్‌కు ఉచిత ఆరోగ్యపరీక్షలు నిర్వహించారు. బీపీ, షుగర్, ఇతర పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. సంఘ అధ్యక్షులు మునిగోపాలకృష్ణ మాట్లాడుతూ వచ్చే నెలలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తామన్నారు. హెల్ప్‌ఏజ్ ఇండియా రాజశేఖరరెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మునిరత్నం, ఉపాధ్యక్షులు జగన్‌మోహన్, రమణ, శకుంతలమ్మ తదితరులు పాల్గొన్నారు.